క్లుప్తంగా

నేడు గుమ్మలక్ష్మీపురంలో ఎన్నికల ప్రచారం

గుమ్మలక్ష్మీపురం: మండల కేంద్రంతో పాటు మండలంలోని ఎల్విన్‌పేట, లక్కగూడ గ్రామాల్లో వైఎస్సార్ సీపీ కురుపాం ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు ఎంపీపీ కుంబురుక దీనమయ్య ఓ ప్రకటనలో సోమవారం తెలిపారు. మధ్యాహ్నం ప్రారంభమయ్యే ఈ ప్రచారంలో ప్రజలకు ప్రభుత్వం చేసిన మేలును ఆమె వివరిస్తారని, ఈ కార్యక్రమానికి మండలంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులంతా హాజరై, విజయవంతం చేయాలని కోరారు.

ఎన్నికల సరళిపై ఆరా



ఓటింగ్ సరళిపై ఆరా తీస్తున్న కళావతి

పాలకొండ: పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సరళిపై వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వాసరాయి కళావతి ఆరా తీశారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలోని పోలింగ్ కేంద్రం వద్దకు సోమవారం చేరుకుని ఏజెంట్లతో మాట్లాడారు. ప్రశాంతంగా ఎన్నికలు జరిగేందుకు చర్యలు తీసుకోవాలని ఆర్‌ఓను కోరారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఓటర్లను కోరారు.

ఓట్ ఫ్రం హోం



కొండాపురంలో వృద్ధుల ఓటింగ్ నమోదు చేస్తున్న అధికారుల బృందం

పాలకొండ: నియోజకవర్గంలో సోమవారం నుంచి ఓట్ ఫ్రం హోం కార్యక్రమం ద్వారా ఓటింగ్‌కు అధికారులు చర్యలు తీసుకున్నారు. ఇందుకోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక బృందం మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం వృద్ధులు, దివ్యాంగుల వద్దకు వెళ్లి ఓటింగ్ చేయించారు.

ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత

రేగిడి: ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత అని, ప్రతిఒక్కరూ చిన్నప్పటి నుంచే ఆధ్యాత్మికత వైపు అడుగులు వేయాలని రాజాం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ స్వప్న హైందవి అన్నారు. స్థానిక విశ్వసాయి మందిరంలో సత్యసాయిబాబా మాతృమూర్తి ఈశ్వరమ్మ జయంతి సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఆమె..మంచి మనసుతో జీవించాలని, ఆపదలో ఉన్న వారికి మనకు తోచినంత సాయం చేయాలని తెలిపారు. అనంతరం ఆమెను హైకోర్టు న్యాయవాది మామిడి వేణుగోపాలరావు సత్కరించారు.

వీడని పింఛన్ పాట్లు



తెర్లాంలోని బీసీ పాయింట్ వద్ద పింఛన్ డబ్బుల కోసం పడిగాపులు కాస్తున్న అవ్వాతాతలు

తెర్లాం: వైఎస్సార్ పింఛన్ కానుక పథకం ద్వారా పింఛన్లు పొందుతున్న అవ్వాతాతలకు ఆరో రోజు అయినా కష్టాలు వీడడం లేదు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో నెలలో మొదటి రోజునే వలంటీర్ల ద్వారా వేకువజామునే ఇంటి వద్దనే పింఛన్లు తీసుకున్న లబ్ధిదారులకు చంద్రబాబు పుణ్యమా అని కష్టాలు మొదలయ్యాయి. మండలంలోని 33 గ్రామ పంచాయతీల నుంచి పింఛన్‌దారులు గత ఆరు రోజులుగా పింఛన్ డబ్బులు తీసుకునేందుకు మండల కేంద్రమైన తెర్లాంలోని ఎస్‌బీఐ, ఏపీజీవీబీ, బీసీ పాయింట్ల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నారు. మండుటెండలో పింఛన్‌దారులు పడుతున్న కష్టాలు చూసి, దీనంతటికీ చంద్రబాబే కారణమని ఆయన కారణంగానే వీళ్లకీ కష్టాలు అని ప్రజలు సానుభూతి వ్యక్తం చేస్తున్నారు. తమను ఇలా బ్యాంకుల చుట్టూ తిప్పి, బాధలకు గురిచేసిన చంద్రబాబుకు తగిన బుద్ధి చెబుతామని లబ్ధిదారులు అంటున్నారు.

రక్తదానానికి ముందుకు రావాలి

చీపురుపల్లి: రక్తం కొరత కారణంగా అత్యవసర సమయాల్లో ఎంతో మంది ప్రాణాలు విడవాల్సి వస్తోందని, అందుకే 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని స్థానిక రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ కో–ఆర్డినేటర్ బి.వి.గోవిందరాజులు కోరారు. పట్టణం లో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంక్‌లో తొలిసారి సోమవారం రక్తదాన శిబిరం నిర్వ హించారు. శిబిరాన్ని రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ కె.ఆర్.డి.ప్రసాద్ ప్రారంభించారు. శిబిరంలో 24 మంది యువతీ, యువకులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో డాక్టర్ సూర్యరమ, రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్లు రెడ్డి రమణ, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

మంచి చేసిన ప్రభుత్వాన్ని ఆదరించండి



మొండెంఖల్ గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి

- ఎన్నికల ప్రచారంలో వైఎస్సార్ సీపీ కురుపాం ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి

కురుపాం: మనకు మంచి చేసిన వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని ఆదరించాలని, రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకే ఓటు వేయాలని వైఎస్సార్ సీపీ కురుపాం ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి కోరారు. మండలంలోని మొండెంఖల్ గ్రామంలో సర్పంచ్ ఇంటికుప్పల గౌరీశంకర్ ఆధ్వర్యంలో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికీ వెళ్లిన ఆమె..ఈ ఐదేళ్లలో ప్రజలకు ప్రభుత్వం చేసిన మేలును వివరించారు. అలాగే రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి, జరుగుతున్న అభివృద్ధి పనులను, అమలవుతున్న పథకాలను తెలిపారు. ఎన్నికల వేళ ఎలాగైనా అధికారంలోకి రావాలన్న ఆశతో ప్రభుత్వంపై ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాలను నమ్మవద్దన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు చెప్పేవన్నీ మాయమాటలేనని, ఆయనను నమ్మితే మన భవిష్యత్ అంధకారమవుతుందన్నారు. జగనన్న హయాంలో ప్రతీ గిరిజన గ్రామం బాగుపడిందన్న విషయం గుర్తుంచుకోవాలన్నారు. అన్నివర్గాల్లోని ప్రజలకు లబ్ధి చేకూరేలా కుల, మత, రాజకీయ పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న తీరును గమనించాలన్నారు. గతంలోని టీడీపీ పాలనకు, ఇప్పటి వైఎస్సార్ సీపీ పాలనకు ఉన్న స్పష్టమైన తేడాను నిశితంగా పరిశీలించాలని, ఒక్క వైఎస్సార్ సీపీతోనే అందరికీ మంచి జరుగుతుందన్నది తెలుసుకోవాలన్నారు. ఈ నెల 13వ తేదీన జరిగే ఎన్నికల్లో ఎమ్మెల్యే, ఎంపీ ఓట్లు రెండూ ఫ్యాన్ గుర్తుకే వేసి, ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న తనను, ఎంపీగా పోటీ చేస్తున్న తనూజారాణిని అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో కురుపాం ఎంపీపీ పద్మావతి, జెడ్పీటీసీ సుజాత, వైస్ ఎంపీపీలు అన్నాజీరావు, ఎంపీటీసీలు బంగారునాయుడు, విద్యారాణి, రాజేశ్వరి, జిల్లా, మండల కో–ఆప్షన్ సభ్యుడు షేక్ నిషార్ పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటేయండి

పాలకొండ రూరల్: జగన్ ప్రభంజనంతో ప్రత్యర్థులు హడలిపోతున్నారని, అందుకే గుంపులుగా వస్తున్నారని నగర పంచాయతీ అధ్యక్షురాలు యందవ రాధాకుమారి అన్నారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి తరఫున ఆమె సోదరి అరుణజ్యోతితో కలిసి నగర పంచాయతీలోని 12, 13, 18, 19 వార్డుల్లో సోమవారం ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి జగనన్న పాలనలో అందించిన సంక్షేమాన్ని, అభివృద్ధిని వివరించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందాయన్నారు. పేదలకు ఇళ్ల స్థలాలతో పాటు ఇంటి నిర్మాణానికి అవసరమైన ఆర్థిక సాయం అందించి వారి సొంతింటి కలను ప్రభుత్వం సాకారం చేసిందని గుర్తుచేశారు. విద్య, వైద్యం, వ్యవసాయంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడం ద్వారా భావి తరాల భవిష్యత్‌కు పునాదులు వేసిందని తెలిపారు. సంక్షేమ పాలన అందించిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించాలని, ఎమ్మెల్యేగా కళావతిని, ఎంపీగా తనూజారాణిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు, నగర పంచాయతీ పాలకవర్గ సభ్యుడు వెలమల మన్మథరావు, వైస్ చైర్మన్ పల్లా ప్రతాపరావు, కోడెం విజయకుమార్, కడగల వెంకటరమణ, తూముల లక్ష్మణరావు, కిల్లారి మోహనరావు, భాసూరు కాంతారావు, ఆకుల కుమార్, కొంచడ అరుణ్, దుప్పాడ పాపినాయుడు, టేకి రామకృష్ణ, దుంపల చిన్న, మాచర్ల దుర్గారావు, ముద్దాడ చక్రవర్తి, రెడ్డి కేశవరావు, వప్పంగి చంద్రమౌళి, చిన్నం నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

సీతంపేటలో..

సీతంపేట: పాలకొండ నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వాసరాయి కళావతి తరఫున సీతంపేట మండలంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు సోమవారం విస్తృతంగా ప్రచారం చేశారు. పలు గ్రామాల్లో పర్యటించి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా కళావతిని, ఎంపీగా తనూజారాణిని గెలిపించాలని కోరారు.

కొమరాడ: మండలంలోని కొరిసిల, పాడుగువలస, శిఖవరం, తదితర గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ద్వారాపురెడ్డి జనార్దనరావు ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు సోమవారం విస్తృతంగా ప్రచారం చేశారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పాముల పుష్పశ్రీవాణి, ఎంపీ అభ్యర్థి తనూజారాణిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు శెట్టి మధుసూదనరావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గరుగుబిల్లి: మండలంలోని మరుపెంట, పెద్దూరు, గరుగుబిల్లి, రావుపల్లి, సంతోషపురం, తదితర గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మరుపెంటలో నిర్వహించిన ప్రచారంలో పార్టీ మండల కన్వీనర్ ఉరిటి రామారావు పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని వివరించారు. ఈ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఆయా గ్రామాల్లో పీఏసీఎస్ అధ్యక్షుడు బి.వెంకటదామోదర్, మాజీ సర్పంచ్ అంబటి గౌరునాయుడు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రచారం చేపట్టారు.



సీతంపేట: ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



గరుగుబిల్లి: మరుపెంటలో ఎన్నికల ప్రచారం చేస్తున్న మండల కన్వీనర్ రామారావు



కొమరాడ: కొరిసిలలో వైఎస్సార్ సీపీని గెలిపించాలని కోరుతూ మండల కన్వీనర్ జనార్దనరావు



పాలకొండ రూరల్: పట్టణంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

వలంటీర్ల రాజీనామా



రాజీనామా పత్రాలు చూపిస్తున్న కొత్తూరు వలంటీర్లు

గరుగుబిల్లి: మండలంలోని శివ్వాం గ్రామానికి చెందిన ఆరుగురు వలంటీర్లతో పాటు కొత్తూరుకు చెందిన ఏడుగురు వలంటీర్లు సోమవారం రాజీనామా చేశారు. అనంతరం వారి రాజీనామా పత్రాలను ఎంపీడీవో పి.సూర్యనారాయణకు అందజేశారు. తామంతా స్వచ్ఛందంగానే రాజీనామా చేశామని, రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని రాజీనామా చేసిన వలంటీర్లు తెలిపారు.

దరఖాస్తుల ఆహ్వానం

గుమ్మలక్ష్మీపురం: పార్వతీపురం మన్యం జిల్లాలోని నాలుగు ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ కళాశాలల్లో ఇంటర్మీడియట్ ఫస్టియర్‌లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు గుమ్మలక్ష్మీపురం ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపాల్ యస్.పెంటన్న ఓ ప్రకటనలో సోమవారం తెలిపారు. 2024–25 విద్యా సంవత్సరానికి సంబంధించి, ఎంపీసీ, బైపీసీ, హెచ్‌ఈసీ గ్రూపుల్లోని సీట్లు భర్తీ చేయనున్నామన్నారు. ఈ ఏడాది పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులంతా ఈ నెల 18వ తేదీలోగా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.ఏపీటీడబ్ల్యూజీయూఆర్‌యూకేయూఎల్ఏఎం.ఏపీ.జీవోవీ.ఇన్ వెబ్‌సైట్‌ను సంప్రదించాలని కోరారు.

నేడు వీరఘట్టంలో వైఎస్సార్ సీపీ రోడ్డు షో

వీరఘట్టం: మండల కేంద్రం వీరఘట్టంలో పాలకొండ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వాసరాయి కళావతి, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్, అరుకు ఎంపీ అభ్యర్థి తనూజారాణి మంగళవారం రోడ్డు షో నిర్వహించనున్నట్లు ఎంపీపీ దమలపాటి వెంకటరమణనాయుడు, వీరఘట్టం పట్టణ పార్టీ అధ్యక్షురాలు దిబ్బ లలితకుమారి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వైఎస్సార్‌సీపీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనాలకి కోరారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

బొండపల్లి: మండలంలోని 52 పోలింగ్ కేంద్రాలను ఎంపీడీఓ ఎస్.హరిహరరావు సోమవారం పరిశీలించారు. పోలింగ్ రోజు ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని పంచాయతీ కార్యదర్శులతో పాటు వీఆర్‌ఓలకు సూచించారు. విద్యుత్ సౌకర్యం, తాగునీరు కచ్చితంగా ఉండాలని, ఏమైనా సమస్యలు ఉంటే ఇప్పటి నుంచే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయన వెంట మండల పరిషత్ కార్యాలయ ఏఓ డి.వెంకటరమణ, తదితరులు ఉన్నారు.

యోగాతో ఆరోగ్యం

బొండపల్లి: రోజూ యోగా చేయడం వల్ల అనారోగ్య సమస్యలు దూరం కావడంతో పాటు మానసిక ప్రశాంతత లభిస్తుందని పిరమిడ్ సేవాదళ్ రాష్ట్ర కన్వీనర్ కళాధర్‌రెడ్డి అన్నారు. గొట్లాం గ్రామంలో నిర్మించిన పిరమిడ్ ధ్యానకేంద్రాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఉరుకులు, పరుగుల జీవితంలో చాలా మంది ఒత్తిడికి లోనవుతున్నారని, ఒత్తడిని అధిగమించేందుకు యోగా చేయాలని సూచించారు. పిరమిడ్ సేవాదళ్ రాష్ట్ర నాయకులు భీమనేని వంశీ కిరణ్, జిల్లా కన్వీనర్ వి.రామకృష్ణరాజు తదితరులు పాల్గొన్నారు.

నిండుమనసుతో ఆశీర్వదించండి

- వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కళావతి విస్తృత ప్రచారం
- అడుగడుగునా బ్రహ్మరథం పడుతున్న ప్రజలు



కత్రాగూడలో ఆదివాసీ వృద్ధుడుకి అందుతున్న సంక్షేమ పథకాలపై ఆరాతీస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి కళావతి

భామిని: ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామాల్లో పర్యటిస్తున్న వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వాసరాయి కళావతికి ప్రజల నుంచి అడుగడుగునా అపూర్వ ఆదరణ లభిస్తోంది. మండలంలోని సతివాడ, కొత్తగూడ, తాలాడ, తాటిమానుగూడ, జామిగూడ, ఘనసర, తదితర గ్రామాల్లో సోమవారం ఎన్నికల ప్రచారం చేపట్టారు. ప్రతీ గ్రామంలో ప్రజలు, స్థానిక నాయకులు పూలమాలలు వేసి స్వాగతిస్తుండగా.. ప్రతీ ఇంటి వద్ద మహిళలు హారతులు ఇచ్చి ఆదరిస్తున్నారు. ఎమ్మెల్యే కళావతి ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అందించిన సంక్షేమం, అభివృద్ధిని వివరించారు. ప్రజల సంక్షేమం కోరి నిరంతరం శ్రమిస్తున్న జగనన్నను నిండుమనసుతో ఆశీర్వదించాలని కోరారు. కూటమి నాయకుల మోసపూరిత హామీలు నమ్మి మోసపోవద్దని హితవుపలికారు. ఆదివాసీ గిరిజనులకు జగనన్న అందించే సంక్షేమ లబ్ధి కొనసాగాలంటే మే 13న జరిగే పోలింగ్‌లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి మళ్లీ ఆయన్ను సీఎంగా చేసుకోవాలని కోరారు. సతివాడలో వైఎస్సార్‌సీపీ నాయకులు మండల తిరుపతిరావు, పతివాడ రవణమ్మ, దామోదర ఆఫీసు ఆధ్వర్యంలో, తాలాడలో సర్పంచ్ ఎరుకుమజ్జి ప్రభావతి, పార్టీ నాయకులు పాపినాయుడు, వలరౌతు రవణమ్మ, భూపతి కిరణ్‌కుమార్ నేతృత్వంలో, ఘనసర సర్పంచ్ కిల్లారి కమల, పార్టీ కార్యదర్శి ఫాల్గుణరావు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచార ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో తోట సింహాచలం, కొవ్వాడ చిరంజీవులు, మజ్జి మోహనబాబు, కొత్తకోట ఆంజినేయులు, వలరౌతు రమణారావు, కాగితాపల్లి కృష్ణారావు, పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



తాటిమానుగూడలో సర్పంచ్ ప్రభావతితో కలిసి గిరిజనులకు మేనిఫెస్టోను వివరిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి కళావతి

ప్రజలు సహకరించాలి

పాలకొండ రూరల్: సార్వత్రిక ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు ప్రజలు అధికారులకు సహకరించాలని ఎస్సై ఎస్.ప్రశాంత్‌కుమార్ కోరారు. మండలంలోని అంపిలి, అవలంగి, అన్నవరం తదితర గ్రామాల్లో సోమవారం సాయుధ బలగాలతో కలిసి ఫ్లాగ్‌మార్చ్ చేపట్టారు. ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు అవసరమైన రక్షణ ఏర్పాట్లు చేయటం జరిగిందన్నారు. ఎన్నికల నిబంధనలు అతిక్రమించినవారిపై బైండవర్ కేసులు నమోదు చేస్తున్నామన్నారు. వివాదాస్పద అంశాలకు, ఘర్షణలకు ప్రజలు దూరంగా ఉండాలని సూచించారు.

గరుగుబిల్లి: రానున్న సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా సహకరించాలని ఎస్‌ఐ వై.అమ్మనరావు కోరారు. మండలంలోని ఉద్దవోలు గ్రామస్తులతో ఆదివారం రాత్రి సమావేశమైన ఆయన ఎన్నికల నిబంధనలు, పోలింగ్ సమయంలో అనుసరించాల్సిన తీరును వివరించారు. అందరి మధ్య స్నేహపూరిత వాతావరణం ఉండేలా చూసుకోవాలని, అనవసరంగా తగాదాల జోలికి వెళ్లవద్దన్నారు. ఎవరైనా అవాంఛనీయ ఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



ఫ్లాగ్‌మార్చ్‌లో పాల్గొన్న ఎస్సై ప్రశాంత్‌కుమార్

ప్రజలకు అందుబాటులో ఉండాలి

గుమ్మలక్ష్మీపురం: అధికారులు ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి, వారి సమస్యలను పరిష్కరించాలని ఎంపీపీ కుంబురుక దీనమయ్య సూచించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఆయన అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల వేళ ప్రచార కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు నిమగ్నమయ్యారని, ఈ సమయంలో అధికారులే ప్రజల సమస్యలు పరిష్కరించే చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నిమ్మక శేఖర్, రజక కార్పొరేషన్ డైరెక్టర్ గోరిశెట్టి గిరిబాబు, ఎంపీటీసీ సభ్యులు, ఎంపీడీవో జి.జగదీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ దీనమయ్య

పోలింగ్ కేంద్రం వద్ద పటిష్ట భద్రత

పాలకొండ: పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రం వద్ద పటిష్ట భద్రత ఏర్పాట్లు చేశారు. సీతంపేట ఐటీడీఏ పీఓ, నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి శుభం బన్సల్ పోలింగ్‌ను పర్యవేక్షించారు. ఏజెంట్ ఫారాలు లేకుండా జనసేన అభ్యర్థులు రావడంతో వైఎస్సార్‌సీపీ ఏజెంట్లు వారిని అడ్డుకున్నారు. ఈ సందర్భంగా స్వల్ప ఘర్షణ వాతావరణం నెలకొంది. దీంతో సహాయ ఎన్నికల అధికారి వరహాలు డీఎస్పీ కృష్ణారావుకు ఫిర్యాదు చేశారు. డీఎస్పీతో పాటు సీఐ చంద్రమౌళి అక్కడకు చేరుకుని ఇరుపార్టీల వారికి సర్దిచెప్పారు. ఏజెంట్ ఫారాలు లేనివారిని అక్కడ నుంచి పంపించారు. ఫారాలు తీసుకుని వచ్చిన తరువాత అనుమతించారు.



బందోబస్తును పర్యవేక్షిస్తున్న డీఎస్పీ కృష్ణారావు



పోలింగ్ తీరును పరిశీలిస్తున్న ఆర్‌ఓ శుభం బన్సల్

ప్రశాంతంగా పోస్టల్ బ్యాలెట్ పోలింగ్

పాలకొండ: నియోజకవర్గ కేంద్రంలో నిర్వహిస్తున్న పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ రెండోరోజు సోమవారం ప్రశాంతగా సాగింది. ఎన్నికల విధులకు హాజరుకానున్న సచివాలయ ఉద్యోగులు, అంగన్‌వాడీ సిబ్బంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం 9 గంటల నుంచి పోలింగ్ కేంద్రం వద్ద ఉద్యోగులు క్యూ కట్టారు. ఇతర ప్రాంతాల్లో ఉద్యోగం చేస్తున్న వారికి కూడా ఆర్‌ఓ అనుమతితో ఇక్కడ పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే అవకాశం కల్పించారు. మొత్తం 2,462 ఓట్లకు గాను మొదటి రోజు 726 ఓట్లు పోలవగా, సోమవారం 584 ఓట్లు పోలైనట్లు ఆర్‌ఓ శుభం బన్సల్ తెలిపారు. రెండు రోజులు కలిపి 1310 ఓట్లు పోలైనట్లు చెప్పారు. మంగళవారం కూడా పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కొనసాగుతుందన్నారు. బీఎల్‌ఓలు, పీఓలు, ఏపీవో, ఓపీఓలు, ఇతర ప్రాంతాల్లో ఉద్యోగం చేస్తూ ఇక్కడ ఓటు ఉన్నవారు నేరుగా పోలింగ్ కేంద్రం వద్ద ఫారం 12ను సమర్పించి ఓటు పొందాలని సూచించారు.



కురుపాం: పోస్టల్ బ్యాలెట్ ఓటు వేస్తున్న ఉద్యోగులు

కురుపాం: సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి, మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో రెండోరోజు సోమవారం జరిగిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రశాంతంగా జరిగింది. నియోజకవర్గంలో మొత్తం 2,241 మందికి పోస్టల్ బ్యాలెట్ ఓటు ఉండగా, ఆదివారం 910 మంది, సోమవారం 888 మంది తమ ఓటుహక్కును వినియోగించుకున్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి వి.వి.రమణ తెలిపారు.



ఓటు వేసేందుకు క్యూలో ఉన్న ఉద్యోగులు



ఓటు వేసి వస్తున్న సచివాలయ ఉద్యోగులు వేసిన ఆనందంలో సచివాలయ ఉద్యోగిని

నిర్దేశిత కొలతల్లో పనిచేస్తే రోజుకు రూ.300

సంతకవిటి: నిర్దేశిత కొలతల ప్రకారం పనులు చేస్తే రోజుకు రూ.300 గిట్టుబాటు అయ్యే వేతనం లభిస్తుందని ఏపీవో ఆర్.హరనాథరావు తెలిపారు. మండలంలోని రంగారాయపురం, వాసుదేవపట్నం, కె.ఆర్.పురం గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను ఏపీవో సోమవారం పరిశీలించారు. ఎండల తీవ్రత అధికంగా ఉన్న నేపథ్యంలో వడదెబ్బ బారినపడకుండా చల్లగా ఉన్న సమయంలో రోజుకు రెండు పూటలా పనులు చేసుకోవాలని వేతనదారులకు తెలిపారు.

రేగిడి: మండలంలోని సంకిలి, చిన్నయ్యపేట, బొడ్డవలస గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఏపీవో ఎస్.హరనాధరావు సోమవారం పరిశీలించారు. కనీస వేతనం లభించాలంటే కొలతల ప్రకారం సక్రమంగా పనులు చేయాలని, ఫీల్డ్ అసిస్టెంట్‌లు కూడా పనులకు వచ్చిన వారికే మస్తర్లు వేయాలని సూచించారు.